లాభాల బాటలో ఆర్టీసీ

- నష్టాల ఊబి నుంచి గట్టెక్కుతున్న ఇబ్రహీంపట్నం డిపో
- గతేడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు రూ.71 లక్షల ఆదాయం



ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో లాభాల బాట పట్టింది. గత కొన్నేళ్లుగా నష్టాల ఊబిలో డిపో కూరుకుపోయి కూరుకుపోయింది. ఆర్టీసీ ఎండీగా సజ్జనార్ బాధ్యతలు తీసుకున్న అనంతరం చేపడుతున్న ప్రక్షాళనలతో ఆర్టీసీ డిపో నష్టాల నుంచి గట్టెక్కిందని చెప్పవచ్చు. గత ఏప్రిల్ నుంచి డిసెంబర్ నెల వరకు రూ.52 లక్షల లాభాలు ఆర్జించింది. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని నడిపిన స్పెషల్ బస్సులతో జనవరి నెల 26వ తేదీ వరకు రూ.19 లక్షల మేర డిపోకు లాభాలు వచ్చాయి. సుమారు 15 ఏళ్లుగా పట్నం ఆర్టీసీ డిపో నష్టాలతోనే నడిచింది. 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి ఆర్థిక సంవత్సరంలో రూ.2.80 కోట్ల నష్టం డిపోకు వాటిల్లింది. ఈసారి ఏప్రిల్ నుంచి జనవరి లోపు నష్టాలను అధిగమించి రూ.71 లక్షల లాభాలను గడించడం హర్షించదగ్గ పరిణామం. డిపోలో 125 ఆర్టీసీ, అద్దె బస్సులుండగా, 736 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

అందరి కృషితోనే..



నష్టాలతో కొనసాగుతున్న పట్నం ఆర్టీసీ డిపో లాభాల బాట పట్టింది. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాలతో చేపడుతున్న పలు కార్యక్రమాలు సక్సెస్ కావడంతో లాభాలు వస్తున్నాయి. ఆర్టీసీ సిబ్బంది కూడా సమష్టిగా డిపోను లాభాల బాట పట్టించేందుకు పటిష్ట కృషి చేస్తున్నారు. ఏప్రిల్ నుంచి జనవరి వరకు సుమారు రూ. 71 లక్షల లాభం వచ్చింది. గతేడాది వచ్చిన రూ. 2.80 కోట్ల నష్టాన్ని అధిగమించడం సంతోషించదగ్గ పరిణామం. కార్మికులకు, ఉద్యోగస్తులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నాం. మరింత కష్టపడి పనిచేసి లాభాలను డబుల్ చేద్దాం. – రమేశ్, డీఎం, ఇబ్రహీంపట్నం

కార్యకర్తలను ఏకం చేద్దాం

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సంజీవ



జాపాల గ్రామకమిటీ సభ్యులతో జిల్లా నేతలు

మంచాల: గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తయారుచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చేతాల సంజీవ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జాపాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో మంచి పట్టుందని తెలిపారు. కార్యకర్తలను ఏకం చేసి బలమైన శక్తిగా తయారుచేయాలన్నారు. గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడుగా దశరథ, ప్రధాన కార్యదర్శిగా మహేష్‌గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా లింగమయ్య గౌడ్, కార్యదర్శిగా జగన్, ఉపాధ్యక్షుడిగా సతీష్, కోశాధికారిగా వెంకటేశ్, ప్రచార కార్యదర్శిగా పాండు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు రాజు, సురేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రయ్య



చంద్రయ్య, రవీందర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏర్పుల చంద్రయ్య, వైస్ ఛైర్మన్ కల్వకోలు రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆదిబట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్‌లో కొంగరకలాన్ పట్టణ వాసులు ఛైర్మన్ చంద్రయ్య, వైస్ ఛైర్మన్ కల్వకోలు రవీందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. నూతన పాలకవర్గం సభ్యులకు కూడా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు జంగయ్య, మాజీ అధ్యక్షులు బాబులు, కౌన్సిలర్లు మహేందర్, శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రవీందర్‌గౌడ్, నారయణ, రవీందర్, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్, విద్యాసాగర్, భాస్కర్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడు పత్యానాయక్



శిక్షణ శిబిరంలో చిన్నారులతో పత్యానాయక్

ఆమనగల్లు: ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్యానాయక్, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని నవచైతన్య కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో కరాటే మాస్టర్ శేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించే ఉచిత వ్యాయమ విద్య శిక్షణ శిబిరం కార్యక్రమాన్ని ఆదివారం వారు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఉచిత శిక్షణ శిబిరం నిర్వహిస్తున్న వస్పుల శేఖర్‌ను వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోరటి జ్యోతి, స్థానిక నాయకులు చుక్క నిరంజన్‌గౌడ్, భాస్కర్, వడ్డె వెంకటేశ్, యాదయ్య, గిరి, కృష్ణయ్య, పులికంటి మైసయ్య, విజయ్, నరేందర్, కుమార్, శేఖర్, పురుషోత్తం, మల్లేశ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



చౌదర్‌పల్లిలో మాట్లాడుతున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి



వృద్ధుల సమస్యలు తెలుసుకుంటున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

- బీఆర్ఎస్ యువనేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి
- మొగుళ్లవంపు, చౌదర్‌పల్లి, ధర్మన్నగూడలో పాదయాత్ర

యాచారం: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో చౌదరిపల్లి గ్రామంలో ఇప్పటివరకు రూ.8కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టినట్లు బీఆర్ఎస్ యువనేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రగతి నివేదన పాదయాత్రలో భాగంగా ఆదివారం మొగుళ్లవంపు, చౌదర్‌పల్లి, ధర్మన్నగూడెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి.. మొగుళ్లవంపు, చౌదర్‌పల్లి, ధర్మన్నగూడెం గ్రామాల్లో దాదాపు రూ.20 కోట్ల మేర అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని అన్నారు. ప్రజలనుంచి అందిన ప్రతి వినతిపత్రాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా కృషిచేస్తానని అన్నారు.

నిధులు మంజూరు చేయిస్తా..

మొగుళ్లవంపు,ధర్మన్నగూడెం, చౌదర్‌పల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు రూ.30 లక్షల నిధులు మంజూరు చేయిస్తానని ప్రశాంత్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. చౌదర్‌పల్లిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి రూ.15 లక్షలు, కురమ సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయిస్తానని ప్రశాంత్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. సమస్యలు పరిష్కరిస్తామన్నారు. చౌదర్‌పల్లిలో దివంగత మాజీ ఎమ్మెల్యే అనంత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, యాచారం పీఏసీఎస్ ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి, చౌదర్‌పల్లి గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశ్, సీనియర్ నాయకులు యాదయ్య, రాజునాయక్, యాదయ్యగౌడ్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్ శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బండ లాగుడు (పందెంగుండు)పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 11జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఐక్యతా ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, తలకొండపల్లి సర్పంచ్ లలితా జ్యోతయ్య, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, సర్పంచ్ కిష్టమ్మ, గణేష్‌గుప్తా తదితరుల సహకారంతో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ ఎంపీటీసీ కడారి పర్వతాలు ఎద్దులు 10 నిమిషాల్లో 1835 ఫీట్ల దూరాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. నల్లజంగయ్య ఎద్దులు 10 నిమిషాల్లో 1800 ఫీట్ల దూరాన్ని లాగి ద్వితీయ స్థానంలో, గోసుల కృష్ణయ్య ఎద్దులు 10 నిమిషాల్లో 1528 ఫీట్ల దూరాన్ని లాగి తృతీయ స్థానంలో నిలిచాయి. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాదయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, అర్చకులు వెంకటేశ్వరశర్మ, శ్యాంసుందర్‌శర్మ, సర్పంచ్‌లు కిష్టమ్మ, లలిత, జ్యోతయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయండి



ఇబ్రహీంపట్నం ప్రధాన చౌరస్తా

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. నాగార్జునసాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఇబ్రహీంపట్నం ఉంటుంది. నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారి వెంట వెళ్తుంటాయి. ఈ నేపథ్యంలో డాగ్‌బంగ్లా ప్రధాన చౌరస్తాలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. పాత ఇబ్రహీంపట్నం గ్రామం లోపలి నుంచి, మంచాల రహదారి నుంచి వచ్చివెళ్లే వారికి ప్రధాన చౌరస్తా వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తున్నాయి. ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. విద్యాసంస్థలకు నిలయంగా ఉన్న ఈ ప్రాంతంలో కళాశాల బస్సులు, ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులతో వాహనాల రద్దీ విపరీతంగా ఉంటుంది. పాదచారులు రోడ్డు దాటలంటే ఇబ్బందులు తప్పడంలేదు. డాగ్‌బంగ్లా వద్ద ఉన్న చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

అబ్దుల్లాపూర్‌మెట్: జాతీయ రహదారి విస్తరణ పనుల కారణంగా బాటసింగారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని జాఫర్‌గూడ, సింగరేణికాలనీ, బ్రిలియంట్ కాలేజీతో పాటు జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న నివాస గృహాలకు సోమవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి: నిరుపేదల ఇంటి నిర్మాణాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ చేయూత నందిస్తున్నారు. మండల పరిధిలోని చీపునుంతలకు చెందిన గడ్డమీది భాగ్యమ్మ నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టింది. మెటీరియల్‌కు డబ్బులు లేక ఇంటి నిర్మాణం నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ట్రస్టు ద్వారా ఇంటి నిర్మాణం చేపట్టనున్నట్లు భరోసా పలికారు. ఆదివారం ట్రస్టు సభ్యుల ద్వారా స్టీల్, సిమెంట్, కంకర, ఇటుక, ఇసుక, తదితర మెటీరియల్‌ను భాగ్యమ్మకు అందజేశారు. వారు ధన్యవాదాలు తెలిపారు. ట్రస్టు సభ్యులు సర్పంచ్ రఘుపతి, గిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇనాంగూడ కమిటీ నియామకం



నియామకపత్రం అందజేస్తున్న ప్రభాకర్‌గౌడ్

అబ్దుల్లాపూర్‌మెట్ : మండల పరిధిలోని ఇనాంగూడ గ్రామశాఖ కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం నియమించారు. మండల పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకుడు బుర్ర మహేందర్‌గౌడ్, సర్పంచ్ అంతటి యశోదా, మాజీ ఎంపీటీసీ అంతటి ఊషయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా నీళ్ల శ్రీకాంత్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా తొర్పునూరి మధుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా అంతటి రాజుగౌడ్, కార్యదర్శిగా బాలశివుడు, కోశాధికారిగా సురేష్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా అంతటి సునీల్, ఉపాధ్యక్షుడిగా సుర్వి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, కార్యదర్శిగా భాస్కర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా అజీజ్‌పాషా, ఉపాధ్యక్షుడిగా అక్బర్, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా ఏర్పుల అశోక్, ఉపాధ్యక్షుడిగా లింగస్వామి, ప్రధాన సలహాదారుగా అంతటి ఊషయ్యగౌడ్, సలహాదారులుగా బాలశివుడు, వెంకటేశ్వరరావును నియమించినట్లు తెలిపారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ అలివేలు మంగాసమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయ పూజారి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో స్వామివారి ఉత్సవ విగ్రహాలతో చక్రతీర్థం కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాల్లో సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి, ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్, మేనేజింగ్ ట్రస్టీ జగన్‌మోహన్, టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ఎగిరిశెట్టి సత్యం, ఉపసర్పంచ్ వెంకటయ్య పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి రథోత్సవం..

కడ్తాల్: మండల పరిధిలోని మక్తమాదారం గ్రామంలోని శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారి రథోత్సవం నిర్వహించారు. స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, సర్పంచ్ సులోచన, ఎంపీటీసీ మంజుల, ఉపసర్పంచ్ గణేశ్ వేదపండితులు రామానుజన్ చార్యులు, చక్రవర్తి చార్యులు పాల్గొన్నారు.

దర్గాలో బోర్‌మోటార్ ప్రారంభం



బోర్‌మోటార్‌ను ప్రారంభిస్తున్న జైపాల్‌నాయక్

మాడ్గుల: బిక్కన్ సాహెబ్ ఉర్సు గంధం ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం తాగునీటి వసతి కల్పించామని మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్ అన్నారు. మండలంలోని ఆర్కపల్లి సమీపంలోని బిక్కన్ సాహెబ్ దర్గా వద్ద తాగు నీటి వసతి కల్పన కోసం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మంజూరు చేసిన నిధులతో మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్ ఇటీవల బోరు వేయించారు. కాగా మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్ ఆదివారం స్థానిక సర్పంచ్ ఏర్పుల జంగయ్యతో కలిసి సింగిల్‌ఫేజ్ మోటారును ప్రారంభించారు. మాజీ ఉపసర్పంచ్ జమీలొద్దీన్, జానీ, షకీల్, శ్రీను, తోలు తిర్పతయ్య, జహంగీర్, చాంద్‌పాషా, బిక్కయ్య, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

తుదిదశకు గ్రంథాలయ భవన నిర్మాణం

ప్రారంభానికి అధికారుల సన్నాహాలు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. రూ.1 కోటితో ఆమనగల్లు పట్టణంలో మోడల్ గ్రంథాలయ భవనం నిర్మిస్తున్నారు. భవనం పనులు పూర్తి కావస్తుండటంతో భవనం ప్రారంభోత్సవానికి జిల్లా గ్రంథాలయ సంస్థ పాలకవర్గం, అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఆమనగల్లు పట్టణంలో దాదాపు ఆరు దశాబ్దాల క్రితం నిర్మించిన జవహర్ ఆంధ్రశాఖ గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనం నిర్మించాలని స్థానిక ప్రజాప్రతినిదులు, నాయకులు, పాఠకులు కోరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, గత జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కప్పాటి పాండురంగారెడ్డి నూతన భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించారు. మంత్రి సబితారెడ్డి నూతన భవనం నిర్మాణం కోసం ప్రభుత్వంనుంచి రూ.1 కోటి మంజూరు చేయించారు. దీంతో శిథిలావస్థకు చేరిన పాత భవనాన్ని కూల్చివేసి అదే స్థలంలో గత ఏడాది నూతన భవన నిర్మాణానికి మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సబితారెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పనులు తుదిదశకు చేరుకున్నాయి. మంజూరుచేసిన నిధులు భవన నిర్మాణానికి సరిపోకపోవడంతో అదనంగా రూ.15.5 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అదనపు నిధులు మంజూరుచేసి భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు. కాగా ఇటీవల గ్రంథాలయ భవన నిర్మాణ పనులను జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వెంకటరమణారెడ్డి, డైరెక్టర్ కమటం రాధమ్మ పరిశీలించారు. గ్రంథాలయ భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయని, భవన నిర్మాణం పనులు పూర్తిచేయడానికి అవసరమైన అదనపు నిధులు విడుదల చేయిస్తామని వెంకటరమణారెడ్డి చెప్పారు.

సమన్వయంతో పనిచేయండి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

మంచాల: బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంచాల మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో రూ.5013 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాల్లో పార్టీని బలమైన శక్తిగా తయారు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏర్పుల చంద్రయ్య, మంచాల ఎంపీపీ నర్మద, పీఏసీయస్ ఛైర్మన్ పుల్లారెడ్డి, వైస్ ఛైర్మన్ యాదయ్య, మండల అధ్యక్షుడు చీరాల రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, నాయకులు రవి, జంగారెడ్డి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

నిత్యం అందుబాటులో ఉంటా..

తుర్కయంజాల్: ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. సూర్య సాయినగర్, గంగిరెడ్డి నగర్, శ్రీరామ్ నగర్, జనచైతన్య కాలనీతోపాటు మరో 13 కాలనీలలో మార్నింగ్ వాక్ చేపట్టారు. నేరుగా ప్రజలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నారు. అనంతరం వింటేజ్ హోమ్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందు కోసం రూ.92 కోట్లతో పైపులైన్ పనులను చేపడతామన్నారు. తుర్కయంజాల్‌లోని సాగర్ రహదారి నుంచి నాదర్‌గుల్‌కు వెళ్లే రోడ్డు పనులు మరో 15 రోజుల్లో ప్రారంభం కానున్నాయని.. రూ.5 కోట్లతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆదిత్యనగర్ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. టీచర్స్ గిల్డ్ కాలనీకి మంచినీటిని అందించాలని జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మల్లేశ్, కౌన్సిలర్లు భాగ్యమ్మ ధన్‌రాజ్, కీర్తన, నాయకులు లక్ష్మారెడ్డి, ముత్యంరెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అదజేస్తున్న బాలచంద్రుడు

ఆమనగల్లు: మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో పునర్నిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన మసున బాలచంద్రుడు రూ.50 వేలు విరాళం అందించారు. కొల్కులపల్లి గ్రామంలోని ఆలయ ఆవరణలో ఆదివారం ఎంపీటీసీ సభ్యులు బట్టు కిషన్‌రెడ్డికి మసున బాలచంద్రుడు విరాళం అందించారు. తన తల్లిదండ్రులు మసున వీరప్ప, విమలమ్మ జ్ఞాపకార్థం విరాళం అందించినట్లు బాలచంద్రుడు తెలిపారు. స్థానిక నాయకులు మసున దనయ్య, గుర్రం చంద్రమౌళి, రాంరెడ్డి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న కిషన్‌రెడ్డి, ఉపాధ్యాయులు

మంచాల: పీఆర్‌టీయూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం 2023 సంవత్సరం డైరీని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదివారం రంగాపూర్‌లో ఆవిష్కరించారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ నర్మద, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రయ్య, పీఆర్‌టీయూ తెలంగాణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, జిల్లా బాధ్యులు కరుణాకర్‌రెడ్డి, జిల్లా నాయకుడు కరుణాకర్, ఉపాధ్యాయ మాసపత్రిక ముఖ్య సంపాదకులు వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఎస్టీసెల్ మండల అధ్యక్షుడిగా భీంరావు



భీంరావుకు మిఠాయి తినిపిస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

యాచారం: బీఆర్ఎస్ యాచారం మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా కుర్మిద్ద తండాకు చెందిన సబావట్ భీంరావునాయక్ నియమితులయ్యారు. బీఆర్ఎస్ రాష్ట్ర నేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఆయనకు యాచారంలో నియామకపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ పరంగా ఎస్టీలకు అమలు అవుతున్న సంక్షేమ పథకాలపై విస్తృత్త ప్రచారం చేయాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మిద్ద ఎంపీటీసీ సభ్యుడు రవికిరణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ కృపేశ్

ఇబ్రహీంపట్నం: గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు ఎంపీపీ కృపేశ్ అన్నారు. రాయపోల్ గ్రామంలో రూ.30 లక్షల ఎంజీఎస్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి బాటపడుతున్నట్లు తెలిపారు. సర్పంచ్ బల్వంత్‌రెడ్డి, ఏఈ ఇంద్రసేనారెడ్డి, ఉపసర్పంచ్ బాల్‌రాజ్, ఎంపీటీసీ అచ్చన శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని జంగారెడ్డిపల్లికి చెందిన ఎల్లమ్మ అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందింది. ఆదివారం జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, ఎంపీపీ నిర్మల బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో జంగయ్య, మల్లేశ్, వీరారెడ్డి, మధు, పరమేశ్, రమేష్ పాల్గొన్నారు.

నేడు ఆలయ ముఖద్వార పనులకు భూమిపూజ

తలకొండపల్లి: దేవుని పడకల్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ముఖద్వారాన్ని నిర్మించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్ ఆదివారం తెలిపారు. కడ్తాల్–శ్రీశైలం ప్రధాన రహదారి మార్గంలో పడకల్–వెంకటాపూర్ గేట్ వద్ద సోమవారం ఉదయం 9.30 గంటలకు ముఖద్వార శంఖుస్థాపన, భూమిపూజ కార్యాక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పడకల్‌కు చెందిన ప్రభాకర్‌రెడ్డి ముఖద్వారాన్ని నిర్మించుటకు స్వచ్ఛందంగా ముందుకొచ్చారన్నారు. ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.